క్లుప్తంగా

జామా మసీద్ ఇమామకు సన్మానం



ఇమామ్‌తో ముస్లిం పెద్దలు

తుర్కయంజాల్: హజ్ యాత్రకు బయలుదేరుతున్న తుర్కయంజాల్ జామా మసీద్ ఇమామ్ నసీర్ ఉల్ అక్రమ్‌ను శుక్రవారం స్థానిక ముస్లిం పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మీర్ సుజాత్ అలీ, ముస్లిం పెద్దలు జుల్కాదర్ అలీ, సయ్యద్ సలీం, సయ్యద్ రషీద్, హస్సన్ ఖురేషీ, మన్సన్ ఖురేషీ, ఫైజల్ తదితరలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

జెడ్పీటీసీ నిత్యారెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న నిత్యారెడ్డి

మంచాల: మండల పరిధిలోని కాగజ్‌ఘాట్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ.4లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రూ.3లక్షలతో శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణం పనులను మంచాల జెడ్పీటీసీ సభ్యురాలు మర్రి నిత్యారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వం మంచాల మండలానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామాల అభివృద్ధే తమ లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మర్రి నిత్యారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆండాలు, కోఆప్షన్ సభ్యులు వాజీద్, ఉపసర్పంచ్ ఐలయ్య, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం



నియామకపత్రాలను అందజేస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సంతోష, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సుబ్బురు మల్లికను నియమించారు. ఈ మేరకు శుక్రవారం నియామకపత్రాలను మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు ఆనంద్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు మంగమ్మ, కౌన్సిలర్ మమత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు పాండు రంగారెడ్డి, పాండు, టోని, బాల్‌రెడ్డి, లక్ష్మయ్య, మురళి పాల్గొన్నారు.

మాసబ్ చెరువు పరిరక్షణకు కృషి

తుర్కయంజాల్: హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం మాసబ్ చెరువులో మట్టి డంప్ చేయకుండా చర్యలు చేపడుతామని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపినట్లు మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రతీక్ జైన్‌కు కలిసి కోర్టు ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరువు పరిరక్షణ సమితి అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేష్, ఉపాధ్యక్షులు రమావత్ కళ్యాణ్ నాయక్, కొంతం యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుత్త మహేందర్ రెడ్డి, కార్యదర్శి వద్దిగళ్ల బాబు, కార్యనిర్వాహక కార్యదర్శి మల్లెల ఉపేందర్, మైలారం బాబు తదితరులు పాల్గొన్నారు.

సారికకు డాక్టరేట్



ఇబ్రహీంపట్నం రూరల్: లార్డ్ కళాశాల ఫ్యాకల్టీ, ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామానికి చెందిన సుదం సారికకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో ప్రొఫెసర్ సూర్యనారాయణ పర్యవేక్షణలో 'ఎ స్టడీ ఆఫ్ ఎఫెక్టివ్‌నెస్ ఉమెన్‌అండ్‌చైల్డ్ వెల్ఫేర్ ఇన్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ (విత్ స్పెషల్ రిఫరెన్స్ టు అంగన్‌వాడీ)' అనే అంశంపై పరిశోధన పూర్తిచేసి సమర్పించారు. పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ అధికారులు సారికకు పీహెచ్‌డీ ప్రదానం చేశారు. పోచారం గ్రామానికి చెందిన సారికకు అవార్డు రావడంతో పోచారం గ్రామస్తులు అభినందిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల వైపే మొగ్గు..

- సత్ఫలితాలిస్తోన్న బడిబాట
- పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పిస్తున్న తల్లిదండ్రులు



సలార్‌పూర్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కడ్తాల్: ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే అత్యుత్తమ బోధన, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తుండటంతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మన బడి పథకం కింద పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించింది. దీంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం పంపిణీ, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధన చేస్తుండటంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. పదోతరగతిలో అత్యుత్తమ మార్కులతో బాసర ట్రిపుల్ ఐటీలో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సీట్లు సాధిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో అందించే సౌకర్యాలు, విద్యాబోధన తదితర అంశాలపై విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తుండటంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు.

మండలంలో..

మండల వ్యాప్తంగా 6 ఉన్నత, 1 కేజీబీవీ, 2ఆశ్రమ, 5ప్రాథమికోన్నత, 29ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. గతంలో విద్యార్థుల సంఖ్య లేకపోవడంతో కొండ్రిగానిబోడ్, అన్మాస్‌పల్లి, బోయిన్‌గుట్టతండా, నేరేళ్ల కోళ్లు, నాగిరెడ్డిగూడ, పిల్లిగుండుతండా, టాక్‌రాజుగూడ, మర్రిపల్లి, చిన్న వేములోనిబావి తండా తదితర పాఠశాలలు మూతపడ్డాయి. మండల వ్యాప్తంగా ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో 2,320 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

పదిలో ఉత్తీర్ణత ఇలా..

2022-23 విద్యాసంవత్సరం పదోతరగతి పరీక్ష ఫలితాల్లో కడ్తాల్ మండలంలో 384 మంది విద్యార్థులకు గాను 354 మంది ఉత్తీర్ణత సాధించారు(93.15%). కడ్తాల్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియానికి సంబంధించి 105 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 94 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికల ఉన్నత పాఠశాలలో 80 మంది విద్యార్థినులకు 73 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా గాంధీలో 41మందికి 40మంది ఉత్తీర్ణత సాధించారు. ఏక్వాయిపల్లి ఉన్నత పాఠశాలలో 09 మందికి 09మంది ఉత్తీర్ణత సాధించగా, చరికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 23మందికి 23మంది ఉత్తీర్ణత సాధించారు. రావిచేడ్‌లో 43మంది విద్యార్థులకు 39 మంది ఉత్తీర్ణత సాధించగా, ముద్వీన్ పాఠశాలలో 36మందికి 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు. మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 43 మందికి 43 మంది ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి



ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, నాణ్యమైన బోధన లభిస్తోంది. విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తోంది. పదో తరగతి ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మంచి మార్కులు సాధిస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి. – జంగయ్య, నోడల్ అధికారి, కడ్తాల్

అవగాహన కల్పిస్తున్నాం



ప్రభుత్వ పాఠశాలల్లో అనుభజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన బోధన అందుతోంది. మంచి మార్కులతో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తోంది. బడిబాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి చిన్నారుల తల్లిదండ్రులను కలిసి అవగాహన కల్పిస్తున్నాం. – సర్దార్‌నాయక్, ఎంఈఓ, కడ్తాల్

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ బీఆర్‌ఎస్ సర్కార్ అందిస్తోన్న సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి గార్డెన్‌లో సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, చేనేత కార్మికుల ఫించన్ల కోసం ప్రతీనెల సుమారు రూ.7 కోట్లను ప్రభుత్వం ఖర్చు పెడుతుందన్నారు. తొమ్మిదేండ్లలో సుమారు రూ.452.52 కోట్లు పెన్షన్ల రూపంలో పేదలకు అందాయన్నారు. షాదీముబారక్, కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ కింద వేలాది మంది లబ్ధిపొందినట్లు చెప్పారు. గురుకుల విద్యాలయాలను, సంక్షేమ హాస్టళ్లను, కళాశాల స్థాయి హాస్టళ్లను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నామన్నారు. కనీవిని ఎరుగని రీతిలో పేదల సంక్షేమం, అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల సంక్షేమానికి అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా పథకాల ద్వార విద్యా, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు కృషిచేయాలన్నారు.

చెక్కుల పంపిణీ..

నియోజకవర్గానికి చెందిన 100 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, ఆరుగురు బీసీ కులవృత్తుల లబ్ధిదారులకు ఆర్థికసాయం చెక్కులను, కులాంతర వివాహం చేసుకున్న ముగ్గురికి మ్యారేజ్ స్కీం చెక్కులను, విదేశాల్లో విద్యాభ్యాసం కోసం వెళ్లే ముగ్గురు విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ చెక్కులు (ఒక్కొక్కరికి రూ.20లక్షలు), ఆసరా ఫించన్లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు కృపేశ్, నర్మద, జెడ్పీటీసీ జంగమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, అదనపు డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ అధికారి జంగారెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వివిధ పథకాల లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఎమ్మెల్యే పరామర్శ

తలకొండపల్లి: ఎంపీపీ అనిత అత్త ముత్యాలి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బీజేపీ సీనియర్ నేత తల్లోజు ఆచారి శుక్రవారం మేడిగడ్డ తండాకి వెళ్లి అనిత కటుంబ సభ్యులను పరామర్శించారు. ముత్యాలి మృతదేహానికి నివాళి అర్పించారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అనురాధ, దశరథ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, వీరయ్య, సర్పంచ్ అమర్‌సింగ్ ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌కు చెందిన భానుప్రకాశ్‌కు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో రూ.10,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. శుక్రవారం వెల్జాల్‌లో మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ బాధితుడికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ నరేందర్‌గౌడ్, దస్తగిరి, రాజుగుప్తా, జంగయ్య, శ్రీను, శేఖర్, పరంధాములు, ప్రహ్లాద్‌గౌడ్, విజయ్, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో రాజరాజేశ్వరీదేవి

మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం రాజేశ్వరీదేవి అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మంత్ర పుష్పం, పుష్పలంకరణ నిర్వహించారు. శివుడికి పూలతో అభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్ గౌడ్, ఆలయ డైరెక్టర్లు, పూజారులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సుజాతానాయక్

హస్తినాపురం: డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని, ప్రజల భాగస్వామ్యంతో పనులు త్వరితగతిన పూర్తి కావడమేకాకుండా పనుల్లో నాణ్యత ప్రమాణాలు మెరుగుపడతాయని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని శ్రీరామ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను కాలనీవాసులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుజాతా నాయక్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌తో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఏఈ హేమూనాయక్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కసిరెడ్డి దశరథరామ్‌రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, అరుణ్‌రాజ్, రవీందర్‌నాయక్, నాయకులు ఎరుకల మల్లేశ్‌గౌడ్, శ్రీరాములుగౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, మమత, శేఖర్ పాల్గొన్నారు.

కేజీబీవీ భవన నిర్మాణ పనుల పరిశీలన

కడ్తాల్: కేజీబీవీ పాఠశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని గరల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి సుజాత అన్నారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న కేజీబీవీ పాఠశాల భవనాన్ని అధికారులతో కలిసి శుక్రవారం ఆమె సందర్శించారు. నెలఖారులోగా భవన నిర్మాణం పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం ప్రస్తుతం అద్దెభవనంలో కొనసాగుతున్న కేజీబీవీ పాఠశాలను పరిశీలించారు. ఏఎస్‌ఓ నరేందర్, ఎస్‌ఓ అనిత ఉన్నారు.

సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో ఉన్నాయని, సంక్షేమంలో నంబర్‌వన్‌గా ఉన్నామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవాల్లో భాగంగా శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ చింతలకుంటలోని ప్రలవి గార్డెన్స్‌లో తెలంగాణ సంక్షేమ సంబురాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్, యెగ్గె మల్లేషంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి రోల్‌మోడల్ చేయడానికి సీఎం కేసీఆర్ ఒక విజన్‌తో ముందుకెళ్తున్నారన్నారు. గత ప్రభుత్వ పాలకులకు భిన్నంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, 11 రకాల పింఛన్లను ప్రభుత్వం అందిస్తోందన్నారు. 2014కు ముందు ఎల్‌బీనగర్‌లో 7458 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా, నేడు ఈ సంఖ్య 24 వేలకు చేరిందన్నారు. విద్య, వైద్య రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. గత తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని చేసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని విమర్శించారు. నియోజకవర్గంలో మొదటి విడతగా 100 మందికి దళితబంధు పథకం కింద రూ.10 కోట్లు కేటాయించామని, మరో రెండు, మూడు రోజుల్లో 1100 మందికి.. ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పులన దళితబంధు కింద అందజేయనున్నామన్నారు.అనంతరం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, ఆసరా పింఛన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ డీసీ మారుతీదివాకర్, హయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి, జలమండలి జీఎం వినోద్, హయత్‌నగర్ సర్కిల్ యూసీడీ అధికారి బలరామ్, బీసీ వెల్ఫేర్ అధికారులు మమత, కృష్ణవేణి, రాకేష్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, జీవీ సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: మండల పరిధిలోని చంద్రధనకు చెందిన బ్యాగరి లక్ష్మయ్య ఇటీవల నూతన ఇంటి నిర్మాణం చేపట్టాడు. డబ్బులు లేక మధ్యలోనే ఇంటి నిర్మాణాన్ని నిలిపివేశాడు. స్థానిక ఉపసర్పంచ్ సుధాకర్ సహకారంతో జెడ్పీటీసీ, ఉప్పల ట్రస్టు చైర్మన్ ఆర్థికసహాయం అందజేయ్యాలని కోరారు. తక్షణమే స్పందించిన జెడ్పీటీసీ ట్రస్టు సభ్యులచే లక్ష్మయ్య ఇంటి నిర్మాణానికి సిమెంట్, స్టీల్, ఇసుక, కాంక్రీట్, తదితర మెటీరియల్‌ను శుక్రవారం అందజేశారు. ఉప సర్పంచ్ సుధాకర్, కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, రాజేందర్‌రెడ్డి, మహేందర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు, ఆర్టీసీకి వారధిగా పనిచేయాలి

విలేజ్ బస్సు ఆఫీసర్లకు ఆర్డీఓ వెంకటాచారి సూచన



మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటాచారి

ఇబ్రహీంపట్నం: కొత్తగా నియమితులైన విలేజ్/కాలనీ బస్సు ఆఫీసర్లు ప్రయాణికులకు, ఆర్టీసీకి అనుసంధానంగా పనిచేయాలని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ వెంకటాచారి సూచించారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశానుసారం ఆర్టీసీ విలేజ్/కాలనీ బస్సు ఆఫీసర్లను నియమించి శుక్రవారం వారికి కిట్లను ఆర్డీఓ వెంకటాచారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్డీఓ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఎండీగా సజ్జనార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆర్టీసీలో వినూత్న మార్పులను తీసుకోస్తున్నారని అందులో భాగంగా విలేజ్ ఆఫీసర్లను నియమించారన్నారు. తమ బాధ్యతలను విలేజ్ ఆఫీసర్లు అంకితబావంతో నిర్వర్తించాలన్నారు. అనంతరం స్థానిక డిపో మేనేజర్ అశోక్‌రాజు మాట్లాడుతూ.. కాలనీ ఆఫీసర్ల పేర్లను అన్ని గ్రామ పంచాయతీలకు తెలియజేసినట్లు చెప్పారు. గ్రామాల్లోని ఆర్టీసీ సమస్యలను తెలుసుకొని మార్పులు, చేర్పులు, సలహాలు స్వీకరించి ఆర్టీసీ డిపో అధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి విలేజ్ ఆఫీసర్లు ప్రయత్నించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈఎం సత్తయ్య, బస్‌స్టేషన్ కంట్రోలర్ నర్సింహ, వెల్ఫేర్ కమిటీ సభ్యులు వైవీ రెడ్డి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సీఐ మన్మోహన్

అబ్దుల్లాపూర్‌మెట్: హయత్‌నగర్‌లోని 7వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నారని.. వివిధ కేసులకు సంబంధించి రాజీ కుదుర్చుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ మన్మోహన్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ.. ఎవరిమీదైన కానీ లేదా తెలిసిన వాళ్ల మీద కానీ, బంధువుల మీద ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్) రాజీ చేసుకునేందుకు అవకాశం వచ్చిందన్నారు. దీంతో పాటు యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, భూతగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించి భార్య, భర్తల కేసులు, చెక్ బౌన్స్ కేసులు, పేకాట కేసులు, ఈ-పెట్టి కేసులు, మరియు లాక్‌డౌన్‌లో నమోదైన కేసులు ఈ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసు కునే అవకాశం ఉందన్నారు. దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తుడు ఇద్దరూ తమ ఆధార్ కార్డులని తీసుకుని హయత్‌నగర్ కోర్టుకు రావాల్సి ఉంటుందని.. ఇతర సమాచారం కోసం సెల్ నం 98669 97023లో సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య



బడిబాటలో పాల్గొన్న ఐలయ్య, ఉపాధ్యాయులు

తుర్కయంజాల్: బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య అన్నారు. శుక్రవారం కమ్మగూడలోని శ్రీశ్రీనగర్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంతో ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారని, ఉచితంగా పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు అన్ని వసతులు ఉన్నందున తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హీర్యానాయక్, నోడల్ ఆఫీసర్ రామచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శంకర్ దాసు, ఉపాధ్యాయలు కృష్ణ, జయమ్మ, గీత, అంగన్‌వాడీ టీచర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు అండగా ఉంటాం



యాదయ్యగౌడ్ కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న రవికుమార్‌గౌడ్

రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ రవికుమార్‌గౌడ్

కడ్తాల్: కల్లుగీత వృత్తిలో భాగంగా ప్రమాదాలకు గురయ్యే కల్లుగీత కార్మికుల కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని ముద్వీన్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొంక యాదయ్యగౌడ్‌కు ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ముద్వీన్ గ్రామానికి రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ చేరుకుని బాధితుడిని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయంగా తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ నుంచి రూ.15వేల చెక్కుని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. యాదయ్యగౌడ్ కుమారుల చదువుకు సహకరిస్తానని తెలిపారు. అనంతరం ముద్వీన్ గ్రామంలోని నీరా తయారి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికసంఘం నాయకుడు రాజుగౌడ్, కల్లుగీత సొసైటీ అధ్యక్షుడు పట్నం నర్సింహగౌడ్, సర్పంచ్ యాదయ్యగౌడ్, ఫామ్ ప్రొడక్ట్స్ రీసెర్చ్ అండ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ అధినేత సత్యం గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు లింగంగౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

'గురునానక్'కు ఎన్ఐఆర్ఎఫ్ గుర్తింపు

ఇబ్రహీంపట్నం రూరల్: భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇటీవల ప్రకటించిన ప్రతిష్టాత్మకమైన నేషన్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్స్ ఫ్రేమ్‌వర్క్(ఎన్ఐఆర్ఎఫ్)లో ఇన్నోవేషన్ క్యాటగిరీ-2023 కింద గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ హైదరాబాద్ (జీఎన్ఐ) గుర్తింపు పొందింది. గురునానక్ ఇనిస్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్, అటానమస్(జీఎన్ఐటీసీ), (జీఎన్ఐటీసీ) చెరగని ముద్ర వేసింది. ఎన్ఐఆర్ఎఫ్ ఇన్నోవేషన్ ర్యాంకింగ్స్ ఫ్రేమ్‌వర్క్‌లో 7 పారామీటర్‌లు, 22 కీలక సూచనలు చేశాయి. ఇందులో ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కార్యకలాపాలు, ఇన్నోవేషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై బోధన అభ్యసన కోర్సులు ఇంక్యుబేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జనరేషన్ ఆలోచన మద్దతు, స్టార్టప్ వెంచర్‌లతో సహ ఇతర ఇన్నోవేషన్ యూనిట్లు మేధో సంపత్తి వాణిజ్యీకరణ మొదలైనవి ఉన్నాయి. న్యాక్ ఏ-ప్లస్, ఎన్‌బీఏ గుర్తింపు పొందిన జీఎన్ఐటీసీ, జీఎన్ఐటీ రెండు ఎన్ఐఆర్ఎఫ్ ఇన్నోవేషన్ కేటగిరి బ్యాండ్ 101 నుంచి 150 కింద ర్యాంక్ పొందాయి. గురునానక్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ గగన్‌దీప్ సింగ్ కోహ్లి, మేనేజింగ్ డైరెక్టర్ హర్వీందర్ సింగ్‌సైనీ కృషి చేయడం వలనే ఇది సాధ్యమైందని తెలిపారు.

రైతు సంక్షేమానికి కేంద్రం కృషి



ఇబ్రహీంపట్నం: మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నేతలు

ప్రధాని మోడీ చిత్రపటాలకు బీజేపీ నేతల క్షీరాభిషేకం

ఇబ్రహీంపట్నం: రైతు సంక్షేమానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కృషిచేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల భాస్కర్, కొత్త అశోక్‌గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు జక్క రవీందర్‌రెడ్డి అన్నారు. పంటల గిట్టుబాటు ధరలను పెంచినందుకు ప్రధాని మోడీ చిత్రపటానికి ఇబ్రహీంపట్నంలో బీజేపీ నాయకులు శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. వివిధ రకాల పంటలకు మద్దతు ధర రూ.200 నుంచి రూ.800 వరకు కేంద్ర ప్రభుత్వం పెంచినందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఫసల్ బీమా పథకం అమలు పరచడంలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కాళిదాసు, వెంకటేశ్‌గౌడ్, నర్సింహారెడ్డి, రాఘవేంద్రస్వామి, అశోక్, శ్రీశైలం, విజయ్, రూపక్, సంతోష్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఫసల్‌బీమా అమలెక్కడ..

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫసల్‌బీమా అమలు చేయకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి కొత్త అశోక్‌గౌడ్ విమర్శించారు. ఆదిబట్ల మున్సిపాలిటీ బొంగ్లూర్ చౌరస్తాలో శుక్రవారం ఆ పార్టీ నేతలు.. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేంద్ర సర్కార్ పంటల మద్దతు ధర పెంచడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాములు, నారయణయాదవ్, యాదగిరిరెడ్డి, లక్ష్మీపతిగౌడ్, సతీష్‌గౌడ్, శంకర్, గణేష్,వినయ్, శ్రీదేవి, మహేష్, నర్సింహ, శ్రీనివాస్‌గౌడ్, అచ్చమ్మ, శోభ, పద్మ, హరిప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.